హుస్నాబాద్‌లోని ఓ హోటల్‌లో దోసె వేస్తున్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

హుస్నాబాద్‌లో కూరగాయల వ్యాపారిని ఓటు అడుగుతున్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

హుస్నాబాద్ ప్రచారంలో యువకులు, మహిళలతో కలిసి నృత్యం చేస్తున్న వొడితెల ఇంద్రనీల్

- తొమ్మిదిన్నరేండ్లలో హుస్నాబాద్ రూపురేఖలు మార్చాం
- మళ్లీ గెలిపిస్తే నియోజకవర్గాన్ని నంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతా
- బీఆర్ఎస్ అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్
- పట్టణంలో ఇంటింటి ప్రచారం

హుస్నాబాద్, నవంబర్ 28 : హుస్నాబాద్ పట్టణం తోపాటు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి తనను మరోసారి ఆశీర్వదించాలని బీఆర్ఎస్ అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్ ప్రజలను కోరారు. మంగళ వారం పట్టణంలోని మల్లెచెట్టు చౌరస్తా నుంచి మెయి న్‌రోడ్డు, బస్టాండ్ చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా, హను మకొండ రోడ్డు, వ్యవసాయ మార్కెట్ వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న దుకాణాలు, ఇండ్లలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ప్రతి షాపునకు వెళ్లి ఈ నెల 30న జరిగే పోలింగ్‌లో కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యకర్తలు, నాయకులు, మహిళలు నృత్యాలు, పాటలతో అలరించారు. పటాకులు పేల్చి జై తెలంగాణ, జై కేసీఆర్, జై సతీశన్న నినాదాలతో హోరె త్తించారు. సతీశ్‌కుమార్ తనయుడు, యువకులు, మహిళలతో కలిసి నృత్యం చేసి ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసినట్లు చెప్పారు. ఏ గల్లీకి చూసినా సీసీరోడ్లు, డ్రైనేజీలు నిర్మించామన్నారు. చెత్త రహిత పట్టణం, అభివృద్ధి చెందుతున్న పట్టణంగా రెండుసార్లు జాతీయ స్థాయి అవార్డులు వచ్చినట్లు గుర్తుచేశారు. తొమ్మిదిన్నరేండ్లలో హుస్నాబాద్ రూపు రేఖలు మార్చామని, మళ్లీ గెలిపిస్తే పట్టణంతో పాటు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నంబర్‌వన్‌గా తీర్చిదిద్దు తామని హామీ ఇచ్చారు. ఎక్కడి నుంచో వచ్చిన వారి మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ నెల 30న జరగబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న, వైస్ చైర్ పర్సన్ అయిలేని అనితారెడ్డి, కౌన్సిలర్లు కొంకటి నళినీ దేవి, బోజు రమారవీందర్, పెరుక భాగ్యరెడ్డి, వాల సుప్రజ, గూల్ల రాజు, గోవిందు రవి, మిర్యాల రమేశ్, బొజ్జ హరీశ్, బొల్లి కల్పన, జనగామ రత్న రవీందర్ రావు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ అన్వర్, వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్టి గోపాల్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య, నాయకులు ఎడబోయిన తిరుపతిరెడ్డి, ఆకుల వెంకట్, అయిలేని మల్లికార్జున్ రెడ్డి, గవ్వ వంశీధర్‌రెడ్డి, ఎండీ అయూబ్, శంకర్‌రెడ్డి, రవీందర్‌గౌడ్, క్రాంతిరెడ్డి, స్వరూప, రజని, పుష్ప, వికాస్‌యాదవ్, చిరంజీవి పాల్గొన్నారు.


రోడ్డు షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

రోడ్డు షోకు వచ్చిన గ్రామస్తులు

గ్యారెంటీ లేని పార్టీలను నమ్మొద్దు

- అభివృద్ధి చేశా.. మరోసారి ఆశీర్వదించండి
- మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి

బెజ్జంకి, నవంబర్ 28 : నియోజకవర్గాన్ని అన్నిరం గాల్లో అభివృద్ధి చేశానని, మరోసారి ఆశీర్వదిస్తే మీ బిడ్డగా మీ వెంటే ఉంటానని ఎమ్మెల్యే రసమయి బాల కిషన్ అన్నారు. మండలంలోని గుండారంలో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్యారెంటీ లేని పార్టీల మాటలు నమ్మి మోసపోవద్ద న్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులు ఆత్మహత్యలు చేసు కున్నారని తెలిపారు. తెలంగాణలో రైతుబంధును అడ్డు కోని రైతులను ఆత్మాభిమాన్ని దెబ్బతీస్తున్న కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ధరణిని తీసేస్తామని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారని, మళ్లీ రాష్ట్రంలో దళారుల చేతిలోకి రైతుల భూములు పోతాయని, రైతు లు ఆలోచించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. తెలంగాణ తల్లి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ప్రచారం నిర్వహించారు. వివిధ పార్టీల నుంచి నాయ కులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

గులాబీమయమైన గుండారం

ఎమ్మెల్యే రసమయి గుండారంలో రోడ్డు షో నిర్వ హించారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వాగతం పలికారు. గ్రామాల్లో ప్రజాప్రతినిధులు ఇం టింటికీ వెళ్లి నమూనా ఈవీఎంలతో ప్రచారం నిర్వ హించి, కారు గుర్తుపై ఓటు వేయాలని కోరారు. కార్య క్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రచారం ముమ్మరం

సైదాపూర్, నవంబర్28: మండలకేంద్రంతో పాటు దుద్దనపల్లి, ఎక్లాస్‌పూర్, గొడి శాల తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్‌కు మద్దతుగా నాయ కులు,ప్రజాప్రతినిధులు ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కారుగు ర్తుకు ఓటేసి గెలిపించాలని ప్రజలను కోరారు. మండలంలోని వెన్నంపల్లిగ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ మండలాధ్యక్షుడు సోమారపు రాజయ్య, ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్‌రెడ్డి, సింగి ల్‌విండో చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి, బిల్ల వెంకటరెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొండ గణేశ్, సర్పంచులు కాయిత రాములు, ఆవునూరి పాపయ్య, కొత్త రాజిరెడ్డి, తాటిపల్లి యుగేంధర్‌రెడ్డి, అబ్బిడి పద్మారవీందర్‌రెడ్డి, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు చెల్మల్ల రాజేశ్వర్‌రెడ్డి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ గుండేటి శ్రీనివాస్, తదిత రులు ఉన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

మండలంలోని గొడిశాల గ్రామానికి చెందిన 30మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరగా, వారికి మండల సీనియర్ నాయకుడు కంది రవీందర్‌రెడ్డి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చింత లతాకుమారస్వామి , బీఆర్ ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బోనగిరి కుమారస్వామి, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

చిగురుమామిడిలో ప్రచారం..

చిగురుమామిడిలో ర్యాలీగా బయలుదేరిన ఎంపీపీ, బీఆర్ఎస్ శ్రేణులు

చిగురుమామిడి, నవంబర్28: హుస్నాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్‌కు మద్దతుగా మండల వ్యాప్తంగా మంగళవారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ముమ్మర ప్రచారం చేశారు. ఇంటింటికీ తిరుగుతూ కారుగుర్తుకు ఓటేయా లని ఓటర్లను కోరారు. మండలకేంద్రంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆకవరం శివప్ర సాద్ ఆధ్వర్యంలో, రామంచ, ఇందుర్తి, రేకొండ, బొమ్మనపల్లి, ములుకనూర్ తదితర గ్రామాల్లో పార్టీ ఇన్‌చార్జిలు, నాయకుల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. చిగు రుమామిడిలో ఎంపీపీ కొత్త వినీతాశ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల ప్రచారంలో ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని, మరోసారి ఎమ్మెల్యేగా వొడితల సతీశ్‌కు మార్ గెలుపు ఖాయమన్నారు. ప్రచారంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, వైస్ ఎంపీపీ బేతి రాజిరెడ్డి, ఆర్‌బీఎస్ మండల కోఆర్డినేటర్ గునుకుల తిరు పతి, మండల నాయకులు సర్వర్‌పాషా, బెజ్జంకి రాంబాబు, ముక్కెర సదానందం, అందె సుజాత, ఆకవరం భవాని, కొమ్మెర మంజుల, ముక్కెర పద్మ, అరుణ, నాయ కులు, కార్యకర్తలు ఉన్నారు.

జోరుగా ఇంటింటి ప్రచారం

పట్టణంలోని 16వ వార్డులో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ జనగామ రత్నమాల

హుస్నాబాద్ టౌన్, నవంబర్ 28 : హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి వొడితెల సతీ శ్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వ హించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను అందజేస్తూ సతీశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించా లని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న , మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనిత, కౌన్సిలర్లు కొంకట నళినీదేవి, బోజు రమాదేవి, గూళ్ల రాజు, బొల్లి కల్పన, జనగామ రత్నమాల, వాల సుప్రజ, కోఆప్షన్ సభ్యులు అయిలేని శంకర్‌రెడ్డి, ఎండీ అయూబ్, కాశబోయిన లలిత, మాజీ కౌన్సిలర్ పచ్చిమట్ల ప్రతిభ, నమిలికొండ రాజయ్య, ఇంద్రాల సారయ్య, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

'వొడితెల' గెలువాలని ప్రత్యేక పూజలు

హుస్నాబాద్ రూరల్, నవంబర్ 28 : హుస్నాబాద్ ఎమ్మెల్యేగా వొడితెల సతీశ్‌కు మార్ మూడోసారి అధిక మెజార్టీతో గెలువాలని కోరుతూ మండలంలోని పొట్లపల్లి స్వయంభూ రాజేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం పలు కులసంఘాల నాయ కులు పూజ లు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాకాల శ్యాంసుందర్ గౌడ్, శ్రీనివాస్‌యాదవ్, వలువోజు శ్రీధర్, కుర్మెల్లి రాములు పాల్గొన్నారు.